## నేడు సోమవారం నాడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు

**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 5:**ప్రజా సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు.

ఏప్రిల్ 6వ తేదీ సోమవారం కాకినాడ జిల్లాలో పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం జిల్లా స్థాయిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించబడుతుంది.

అలాగే రెవెన్యూ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని వివేకానంద హాలులో నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు అందరూ ఈ కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.అర్జీదారులు తమ ఫిర్యాదులు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా వాటి స్థితిగతులపై సమాచారం తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. అదేవిధంగా అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను ఉపయోగించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమాలు జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహించబడతాయని పేర్కొన్నారు.అర్జీదారులు తమ సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# కాకినాడలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు






**కాకినాడ, పెన్ పవర్, ఏప్రిల్ 5::**సమసమాజ సాధన, నవ భారత నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ జీవితం,ఆశయాలు నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఉదయం కాకినాడలోని లేడీస్ క్లబ్ కూడలిలో ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రంలోని మారుమూల గ్రామంలో జన్మించి తన స్వయంకృషి, పట్టుదలతో దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన మహనీయుడిగా బాబూ జగ్జీవన్ రామ్‌ను కొనియాడారు. ఆయన స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల యువత చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ లు రాజ్యాంగం, ప్రత్యేక చట్టాల ద్వారా అందించిన హక్కులు, సమాన అవకాశాలను బలహీన వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదే వారికి నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ స్వేచ్ఛ కోసం, స్వాతంత్ర్యం అనంతరం వివిధ మంత్రి పదవులు నిర్వహిస్తూ నవ భారత నిర్మాణానికి ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు.భూసంస్కరణల ద్వారా దున్నేవారికే భూమిపై హక్కు కల్పించారని చెప్పారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికి దేశాన్ని ఆహారంలో స్వయం సమృద్ధిగా మార్చారని వివరించారు. రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో 1971లో పాకిస్తాన్‌పై భారత్ విజయం సాధించిందని గుర్తుచేశారు. కార్మిక సంక్షేమ చట్టాలు, ఎయిర్‌లైన్స్, రైల్వేల విస్తరణలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.సమావేశంలో ఎంఆర్పీఎస్ కార్యకర్తలు రెవెన్యూ కాలనీలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కేటాయించిన స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణం చేసి, పనులను త్వరగా ప్రారంభించాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ సుమారు 50 సంవత్సరాలు పార్లమెంటేరియన్‌గా కొనసాగి రికార్డు సృష్టించారని అన్నారు. ఆయన జయంతిని "సమతా దివస్"గా జరుపుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యన్నారాయణ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు నక్కా చిట్టిబాబు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు వల్లూరి సత్తిబాబు, కొండేపూడి ఉదయ్ కుమార్ తదితరులు ప్రసంగించి బాబూ జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ ఎంఎస్ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి, సెట్రాజ్ సీఈఓ, అర్బన్ ఎంఆర్ఓ, దళిత సంక్షేమ సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్ ఏప్రియల్ 05:** కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, సీనియర్ న్యాయవాదులు బుగత శివ,ఎమ్.గంగాధర్, పలివెల నాగేంద్ర రాజు,బత్తిన చలం, కీలపర్తి శ్రీనివాసరావు,గెడ్డం కామేష్, వేగి భద్రం, సూరిబాబు, బోడపాటి అశోక్,ఎమ్ మంజూష, బెహరా ప్రసన్న, సీతారామరాజు,కృష్ణారావు తదితరులు పాల్గొని బాబూ జగజీవన్ రామ్ సేవలను, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం స్వీట్స్ పంచారు.

## క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.



**-రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్,వై మాలకొండయ్య.**

**కిర్లంపూడి/పెన్ పవర్ ఏప్రియల్ 05:** క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వై మాల కొండయ్య పిలుపునిచ్చారు.కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం బిజెపి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతిపాడు బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రశిక్షణ తరగతులు నిర్వహించారు.ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు ఊట వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ వై మాల కొండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమం ఇంచార్జ్ సింగిలిదేవి సత్తిరాజు, కొల్లా శ్రీనివాస్ కందా వీరస్వామి,మదినే బాబ్జి,శెట్టి గంగబాబు,హరే రామ్ సింగిడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




## ఆదిత్య యూనివర్సిటీ లో బాబుజగజ్జీవన్ రావు జయంతి

**గండేపల్లి,పెన్ పవర్, ఏప్రిల్ ,5:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయవిభాగం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోదుడు, మాజీ ఉప ప్రధాని, సమసమాజం కోసం విశేష కృషి చేసిన సంఘం సంస్కర్త బాబు జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీ నివాస రెడ్డి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో వివిధ విభాగాల డీన్ లు విభాగ అధిపతులు, గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్, జాతీయ పర్యావరణ మిత్ర గంగాధర్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయన ఆశయాలు సమాజానికి మార్గదర్శకం: చిర్ల జగ్గిరెడ్డి

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

**కొత్తపేట/రావులపాలెం, పెన్ పవర్5:**రావులపాలెంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిగా జగజ్జీవన్ రామ్ నిలిచారని పేర్కొన్నారు. దళితుల హక్కుల పరిరక్షణ, సమానత్వ సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన కాలంలో దేశ అభివృద్ధికి విశేషంగా దోహదపడి, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తీసుకున్న నిర్ణయాలు రైతులకు మేలు చేశాయని తెలిపారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జగజ్జీవన్ రామ్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. యువతకు చరిత్ర, విలువలను తెలియజేయడానికి ఇలాంటి మహానేతల జయంతులు జరుపుకోవడం అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని జగజ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించారు.



# మండపేటలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

## ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 5 :**భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను మండపేటలోని జాతీయ నాయకుల విగ్రహాల సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతేకాకుండా 7వ వార్డు, 8వ వార్డుల్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశ ఉపప్రధానిగా పనిచేస్తూ అనేక సంస్కరణలు చేపట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక కీలక సంస్కరణలు తీసుకొచ్చి వారి ఉన్నతికి కృషి చేశారన్నారు. “సూర్యచంద్రులుగా బాబు జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్‌ను ప్రజలు గుర్తించుకుంటారు” అని తోట త్రిమూర్తులు అన్నారు. మండపేట కరాశి సెంటర్‌లో అనేక జాతీయ నాయకుల విగ్రహాలు ఉండటం వల్ల దీన్ని ‘జాతీయ నాయకుల విగ్రహాల సెంటర్’గా నామకరణం చేశామని గుర్తు చేశారు. నందమూరి తారకరామారావును కూడా జాతీయ నాయకుడిగా గుర్తించి, ఈ సెంటర్‌లో బడుగు బలహీన వర్గాల నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వారికి ఇచ్చే గౌరవమని తెలిపారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వాలు, పార్టీలు అతీతంగా కృషి చేయాలని, జాతీయ నాయకులను పేటలకు పరిమితం చేయడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ అభిప్రాయపడ్డారు. కరాచీ సెంటర్‌ను ఎన్టీఆర్ సెంటర్‌గా ఉన్నప్పటికీ, ఎన్టీఆర్‌ను జాతీయ నాయకుడిగా గుర్తించి మహానాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసిన నుండి దీన్ని జాతీయ నాయకుల సెంటర్‌గా ఆలోచించి నామకరణం చేశామని వివరించారు. పార్టీలకు అతీతంగా నాయకుల త్యాగాలను గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ విగ్రహాల కన్వీనర్ మందపల్లి రవి, ముమ్మిడివరపు బాపిరాజు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజబాబు, ఓగిరాల దేవి, పిల్లి శ్రీనివాస్, ముమ్మిడివరపు బాపిరాజు, ఎర్రగుంట అయ్యప్ప, మాజీ కౌన్సిలర్ కొల్లి వరలక్ష్మి, కొల్లి సత్యనారాయణ, సన్మాన ధనరాజు, కనికెళ్ళ ప్రసాద్, కొడమంచిలి భాస్కరరావు, గుడిమెట్ల శ్రీనివాస్, మందపల్లి చిన్నారి, కొల్లి చిన్నారావు, అయినవిల్లి రామణ, శ్యామ్, విప్పర్తి సింహాచలం, యార్లగడ్డ పృథ్వీరాజ్, సత్తిబాబు, మందపల్లి సతీష్, శీలి సత్యనారాయణ, యండ్రా బుజ్జి, సీరంగి శ్రీనివాస్, టేకుమూడి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి సత్యనారాయణ, మొండి మురళి, అలీఖాన్ బాబా, మీగడ శ్రీను, జొన్నపల్లి సత్తిబాబు, ముక్క సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.


02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జగజ్జీవన్ రామ్ కు బీజేపీ నాయకుల ఘన నివాళి



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 5 :**మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఘనంగా నివాళు లు అర్పించారు. ఆదివారం మహనీయుడి 118వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ పేటలో ఉన్న ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ, మద్దుల సుబ్బారావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోన సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. భారత పార్లమెంట్‌లో సుమారు నలభై సంవత్సరాలపాటు సేవలందించడమే కాకుండా పలు కీలక మంత్రిపదవులను నిర్వహించారని తెలిపారు. నాలుగో ఉపప్రధానిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి దేశానికి పేరు తీసుకువచ్చారన్నారు. అంటరానితనం నిర్మూలనకు, సమాన హక్కుల కోసం పోరాడిన యోధుడు జగజ్జీవన్ రామ్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుణ్ణి స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి అచ్చయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





నివాళులు అర్పించిన వాసంశెట్టి

**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 5:**సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ అని వాసంశెట్టి సత్యం అన్నారు. ఆదివారం కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం, కుయ్యేరు, కాజులూరు తదితర గ్రామాల్లో ఆయన 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గొల్లపాలెం అరుంధతిపేటలో జరిగిన ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసంశెట్టి సత్యం హాజరై, ముందుగా బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శలపాక నీటి సంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి, టీఎంఆర్ సొసైటీ అధ్యక్షులు అంగర కృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు చవ్వాకుల డాక్టర్ బాబు, కోట తాతబ్బాయి, శలపాక మాజీ సర్పంచ్ పోతుల గనిరాజు, వనుం వీరబ్రహ్మం, రవ్వా భూషణం, పలివెల రాజు, ఇమ్మానియేలు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భారతదేశ తొలి దళిత ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు తరతరాలకు మార్గదర్శకమని తెలిపారు. కుయ్యేరు గ్రామంలో జగజ్జీవన్ రావు పుట్టినరోజు సందర్భంగా వాహన దారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తాతపూడి రాజు, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, మందపల్లి శ్రీనుబాబు, ఇమ్మానియేలు, ప్రసాద్, జోజి బాబు, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివి.

### -ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఏప్రియల్ 05:**స్వాతంత్ర్య సమరయోధునిగా,భారతదేశ ఉప ప్రధానిగా బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. బాబూజగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా,మండల కేంద్రమైన రౌతులపూడిలో బాబూజగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,తుని నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి జమీల్, జడ్పిటిసి గొల్లు చినదివాణం, మండల పార్టీ అధ్యక్షుడు చింతకాయల సత్యనారాయణ,వాసిరెడ్డి భాస్కరరావు, మాజీ సర్పంచ్ ఎస్ శ్రీను, పి తాతాజీ, ప్రత్తిపాడు,శంఖవరం మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామిశెట్టి నాని, నరాల శ్రీను, స్థానిక వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు, బాబూ జగజ్జీవన్ రామ్ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** మండల పరిధి యర్రవరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. యర్రవరం 56వ బూత్ అధ్యక్షుడు గొడుగు నల్లబ్బాయి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకుమార్ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో గల బిజెపి కార్యకర్త ఇంటిపైన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందువుల మనోభావాలకు రక్షణ ఏర్పడిందన్నారు. బిజెపిలో పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో బీజేపీ క్యాడర్ను బలోపేతం చేయాలని, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మాజీ సైనిక విభాగం అధ్యక్షుడు కర్రి ధర్మరాజు గ్రామ నాయకులు కూరాకుల రాజా, బండారు సూరిబాబు తమరాల సత్యవతి, తోట వీర మహేశ్వరరావు, రాఘవరావు, ఎర్రమిల్లి గంగారావు, తిరుమాలి గ్రామ నాయకులు ఎలుగుబంటి సూరిబాబు, బొజ్జ శ్రీనివాసరావు, లింగంపర్తి గ్రామ అధ్యక్షులు కరిని సత్యనారాయణ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు ఘనంగా



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 5 :**భారతదేశ స్వతంత్ర సమరయోధుడు, మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలోఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూ జగజ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘనంగా అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మల్లవరపు నాగరాజు, మెర్ల లక్ష్మీపతి, మాజీ ఎం.పి.టి.సి ఆకుల శివ, పువ్వుల నాగరాజు, జనసేన నాయకులు మనోహర్, వినయ్, మండల ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి పండు, నేకూరి కృష్ణ, లంక ప్రేమ్, సిరిపల్లి బాబి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో టీడీపీ గ్రామ కమిటీ ప్రమాణస్వీకారం



**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 5:** కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ఆదివారం టీడీపీ గ్రామ కమిటీ ప్రమాణ స్వీకారం గొల్లపాలెం సొసైటీ అధ్యక్షులు అంగర కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గొల్లపాలెం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నక్క శ్రీను, ఉపాధ్యక్షుడిగా వనమాడి శ్రీను ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీరాజు చౌదరి, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సలాది సాయిబాబు, వనం వీరబ్రహ్మం, అంగర శ్రీను, పలివెల రాజు ,అలాగే ఏఎంసీ డైరెక్టర్ సలాది పుష్పవతి, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మిడి సోమలమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, ఆర్యవటం సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి, వల్లు అర్జునరావు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్5:**కొత్తపేటలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికంలో పుట్టి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా,రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా,కేంద్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ దేశాభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా కార్మిక, వ్యవసాయ రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశానికి ఎంతో మేలు చేశాయని కొనియాడారు.

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పాటుపడ్డ మహనీయుడిగా జగ్జీవన్ రామ్ నిలిచారని, ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపం సమీపంలోని విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

